## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్ రూరల్, మార్చి 27 : కొల్లాపూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బిజ్జ వేణు తండ్రి బిజ్జ చిన్నలక్ష్మయ్య బుధవారం పట్టణ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలం వద్ద ఉన్న బావిలో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గురువారం బిజ్జ చిన్న లక్ష్మయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సాంబశివుడు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనువాస్, రామచంద్రయ్య యాదవ్, జంబులయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నర్సింహ, మాజీ ఎంపీటీసీ పాండు, నాగరాజు, రమేశ్, నాయుడు, హరికృష్ణ పాల్గొన్నారు.

## పాడిరైతుల సేవలో హెరిటేజ్ డెయిరీ

అచ్చంపేటరూరల్, మార్చి 27 : పాడి రైతుల సేవలో తెలంగాణలో హెరిటేజ్ సంస్థ పనిచేస్తుందని జోనల్ హెచ్ సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని సింగారంలో హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాల కేంద్రాన్ని సందర్శించి పాడి రైతుల సమస్యలను తెలుసుకోని పాల ఉత్పత్తిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పశు పెంపకంలో సలహాలు, సూచనలు చేశారు. పాల బిల్లులు ప్రతి పది రోజులకు ఒకసారి రైతులకు అందించడం తోపాటు సబ్సిడీపై దాణా, కాల్షియం, మినిరల్ మిక్షర్స్, పోషకాహారాలు, నట్టల మందులు అందజేశారు. హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే ప్రతి రైతుకు ఉచితంగా రూ.2లక్షల ప్రమాద బీమా కల్పించమన్నారు. పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించి డెయిరీ లోన్స్ అందించేందుకు చర్యలు తీసుకుంటాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ ఖాసీం, పాల కేంద్రం ఇన్‌చార్జీ సత్యం, రైతులు తిరుపతయ్య, రేణయ్య, హన్మంతు, రమేశ్, ఇందిరమ్మ, ఆంజనమ్మ, లింగమ్మ, సత్యమయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ విద్యా బోధన విద్యార్థులకు వరం

- ఎంఈవో జీవన్‌కుమార్

అచ్చంపేట టౌన్, మార్చి 27 : ఏఐ విద్యాబోధన విద్యార్థుల పాలిట వరంగా మారనుందని ఎంఈవో జీవన్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల, నడింపల్లి గ్రామంలో ఏఐలతో విద్యా బోధన తరగతులను హెచ్ఎం అర్జునయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన మరింత ఆకర్షణీయంగా ఇంట్రాక్టివ్‌గా నిర్వహించడానికి ఏఐ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంలో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చని అన్నారు. ప్రతి రోజు కంప్యూటర్ ల్యాబ్‌లను వినియోగించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 13 ప్రాథమిక పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి ఆయా తరగతులను అట్టహాసంగా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునా ఖిడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులతో చెంచుల ముఖాముఖి

చెంచులతో మాట్లాడుతున్న అధికారులు

అమ్రాబాద్, మార్చి 27: కోనేరు సంస్థ ఆధ్వర్యంలో చెంచుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులతో ముఖాముఖి సమావేశాన్ని మండలంలోని ఉప్పునుంతలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు సంస్థ డైరెక్టర్ సలీం మాట్లాడుతూ చెంచులకు సంబంధించిన సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత ప్రభుత్వ అధికారులతో ముఖాముఖి మీ కోసం నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామంలోని వివిధ సమస్యలను చెంచులు అధికారులకు తెలిపారు. ఉపాధి గురించి ఏపీవో రఘు మాట్లాడుతూ ఉపాధి పనులకు జాబ్‌కార్డు, ఈ కేవైసీ, ఆధార్ అనుసంధానం లింక్‌లు అవ్వడం చూసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో నీటిసమస్యలను కార్యదర్శి గణేశ్ పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ డిపార్ట్‌మెంట్ సీసీ మల్లేశ్, టీఏ పారిజాత, బాలకృష్ణ ప్రవీణ్, నర్సింహ పాల్గొన్నారు.

శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం

# వంతుల వారీగా విధులు..!

- శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో కొంతమంది ఉద్యోగుల ఇష్టారాజ్యం
- ఉన్నతాధికారుల అండదండలే కారణం
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలంటున్న ఉద్యోగులు

దోమల పెంట, మార్చి 27 : అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి గుండె లాంటిది. అలాంటి శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో ఉద్యోగులు వంతుల వారీగా విధుల నిర్వహించే పద్ధతిపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ ఉత్పత్తి నిరంతరం కొనసాగాలంటే క్రమశిక్షణతో షిఫ్ట్ డ్యూటీలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నది. కానీ కొందరు షిఫ్ట్ అధికారులకు ఒక ఉన్నతాధికారి అండదండలు దండిగా ఉండడంతో నిబంధనలకు వ్యతిరేకంగా, ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సాధారణంగా తెలంగాణ విద్యుత్ సంస్థల నిబంధనల ప్రకారం షిఫ్ట్ విధులు ఇలా ఉండాలి. వారానికి రెండేసి రోజులు మార్నింగ్ షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్, నైట్ షిఫ్ట్ విధులు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో కొందరు ఉద్యోగులు దీనికి పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. వారానికి కేవలం మూడు రోజులు మాత్రమే విధులకు హాజరై, మిగతా రోజులు సొంత గ్రామాలకు వెళ్లి పోతున్నారని సమాచారం. అయితే విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసిన క్వార్టర్స్‌లోనే ఉంటూ విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు పట్టణాల్లో నివసిస్తూ, ఒకరి బదులు మరొకరు విధులు నిర్వహించే విధానాన్ని అమలు చేస్తున్నారని తెలుస్తోంది. ఆరు రోజులు విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు కేవలం మూడు రోజులు మాత్రమే విధులకు హాజరై షిఫ్ట్ అలవెన్స్ తీసుకుంటు నెల జీతాన్ని పూర్తిస్థాయిలో పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**బయోమెట్రిక్ కొనసాగుతుందా..?**

విద్యుత్ సంస్థలో ప్రతి ఉద్యోగి విధిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలన్న నిబంధన ఉన్నది. అయితే, శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో కొందరు షిఫ్ట్ అధికారులకు ఫేస్ స్కానర్ లేదా ఫింగర్ ప్రింట్ స్కానింగ్ లేకుండా విధులకు హాజరైనట్టు లెక్కలు తయారు చేసుకుంటున్నారని, వారికి ఒక ఉన్నతాధికారి అండదండలు ఉన్నాయని సమాచారం.

**టీజీ జెన్‌కో సీఎండీ దృష్టి సారించాలి..**

ఈ వ్యవహారంపై తెలంగాణ జెన్‌కో సీఎండీ సందీప్ కుమార్ సుల్తానియా తక్షణమే స్పందించి, షిఫ్ట్ విధుల నిర్వహణలో అనుసరించాల్సిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బయోమెట్రిక్ హాజరు విధానాన్ని మరింత కఠినతరం చేయాలి, విద్యుత్ ఉత్పత్తిలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని కోరుతున్నారు. శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో షిఫ్ట్ విధుల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటేనే తెలంగాణ విద్యుత్ సంస్థల్లో క్రమశిక్షణ పునరుద్ధరించగలుగుతారని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం సంబంధిత ఎస్ఈ వోఎండ్ ఎం అధినారాయణను ఫోన్‌లో వివరణ కోరగా ప్రతి ఉద్యోగి వారానికి ఆరువిధులు నిర్వహించాల్సిందే, అలాకాకుండా నిబంధనలకు విరుద్ధంగా మూడు రోజులు డ్యూటీ చేసి మూడు రోజులు ఖాళీగా ఉండే దానికి లేదు, ఒకరి డ్యూటీ ఒకరు చేయకూడదు, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విధులు నిర్వహిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## విద్యపై పట్టు సాధించాలి

కోడేరు, మార్చి 27: ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయినుంచే విద్యార్థులకు విద్యపై పట్టు సాధించడానికి ట్వినింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో భాస్కర్‌శర్మ అన్నారు. మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదోతరగతి విద్యార్థులకు ట్వినింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులు చదువు కోడానికి కావాల్సిన వసతులు అందుబాటులో ఉన్నాయని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

## సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

కోడేరు, మార్చి 27: వచ్చే నెల 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా పేదలకు అందజేయనున్న సన్న బియ్యం పంపిణీ సక్రమంగా చేయాలని తాసీల్దార్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సన్న బియ్యంలో ఎలాంటి అవకతవకలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీటీ వెంకటేశ్, ఆర్ఐలు సురేందర్, జంబులయ్య, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు

- ఎన్‌హెచ్ డీఈ రమేశ్, ఎస్సై శంషాద్దీన్

మర్రిపల్లి వద్ద మలుపును పరిశీలిస్తున్న డీఈ, ఎస్సై

చారకొండ, మార్చి 27 : జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌హెచ్ డీఈ రమేశ్, ఎస్సై శంషాద్దీన్ అన్నారు. గురువారం కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి మండలంలోని మర్రిపల్లి, సారంబండతండా మలుపులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన బైపాస్ నిర్మాణ పనుల వద్ద వేగ నియంత్రణ బోర్డు, సారంబండతండా మలుపుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. మర్రిపల్లి, చారకొండలో రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. జాతీయ రహదారి పనులు నాణ్యతగా చేపట్టాలని చెప్పారు. వారి వెంట ఎన్ హెచ్ ఏఈ కరుణాకర్, హెచ్‌సీ నాగయ్య ఉన్నారు.

## శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు

- లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- భృంగివాహనంపై ఆది దంపతుల వైభవం
- మహాలక్ష్మీ అలంకారంలో అమ్మవారు

యాగశాలలో పూజలు చేస్తున్న ఈవో దంపతులు

శ్రీశైలం, మార్చి 27 : శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు ప్రారంభమైయ్యాయి. గురువారం ఈవో శ్రీనివాసరావు దంపతులు, భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకొని అర్చక వేదపండితులతో కలిసి స్వామివారి యాగశాల ప్రవేశం చేయడంతో ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలు ప్రారంభమైనట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. భ్రమరాంబ అమ్మవారికి విశేష కుంకుమార్చన, నవావరణార్చన, చండీహోమాలను నిర్వహించారు.

**భృంగివాహనంపై ఆది దంపతుల వైభవం**

ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సమూర్తులను భృంగివాహనంపై అధిష్టింపజేసి ప్రత్యేక పూజలు చేశారు.

**మహాలక్ష్మీ అలంకారంలో..**

కన్నడిగుల ఇలవేల్పు భ్రమరాంబ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించడంతో శత్రుబాధలు నివారించబడి సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. అనంతరం స్వామి, అమ్మవార్లను గ్రామోత్సవం కన్నుల పండవగా సాగింది. గ్రామోత్సవంలో కోలాటం, జానపద పగటి వేషాలు, కేరళచండీమేళం, గొరువ నృత్యం, తప్పెట చిందు, కర్ణాటక జాంజ్, విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ అయ్యన్న, పీఆర్‌వో శ్రీనివాసరావు, శ్రీశైల ప్రభ సంపాదకుడు అనిల్‌కుమార్, ఏఈవోలు హరిదాస్, స్వాములు సూపరింటెండెంట్ హర్యానాయక్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరికి జైలుశిక్ష

కల్వకుర్తిరూరల్, మార్చి 27 : చోరీకి పాల్పడిన కేసులో కల్వకుర్తి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కావ్య ఇద్దరికి 4నెలలు జైలు శిక్షను విధించడంతోపాటు ఒకొక్కరికీ రూ.వెయ్యి జరిమానా విధించారు. కల్వకుర్తి మండలం లింగసానిపల్లిలో గతేడాది రాములు అనే వ్యక్తి ఇంట్లో హైదరాబాద్‌కు చెందిన మాణిక్యం, సంగారెడ్డికిచెందిన బాలరాజులు దొంగతనానికి పాల్పడడంతో వారికి 4నెలల జైలు శిక్షతో పాటుగా రూ.వెయ్యి చొప్పున ఒకొక్కరికి విధించారు. కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి ఉన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వంగూరు, మార్చి 27 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పది మంది లబ్ధిదారులకు గురువారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేపీఎన్‌రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పండు తాపు, తాసీల్దార్ మురళీమోహన్, నాయకులు మల్లేశ్, రాజశేఖర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

**చారకొండలో..**

చారకొండ, మార్చి 27 : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని స్థానిక నాయకుడు బాలరాజు అన్నారు. గురువారం మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన బాధితులు రేణుకకు రూ.60వేలు, జంగమ్మకు రూ.34వేల చెక్కులను వారి స్వగృహల వద్ద అందజేశామన్నారు. అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రెమ్యూనరేషన్ చెల్లించాలి

అచ్చంపేట టౌన్, మార్చి 27: సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉద్యోగులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని తపస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను గత సంవత్సరం నవంబర్ 24నుంచి డిసెంబర్ 23వరకు నిర్వహించారని తెలిపారు. కానీ సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు, సూపర్ వైజర్లకు ఇప్పటివరకు ఎలాంటి రెమ్యూనరేషన్ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వీరికి చెల్లించే విధంగా ప్రభుత్వ అధికారులను ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఐదు రోజుల జైలుశిక్ష

కల్వకుర్తి రూరల్, మార్చి 27 : కల్వకుర్తి పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తి కావ్య ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి గురువారం తెలిపారు. కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లికి చెందిన మల్లేశ్, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వీరన్నపల్లికి చెందిన దుబ్బ దేవేందర్‌లు ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడడంతో వారిని గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఇద్దరికి ఐదు రోజుల జైలు శిక్షతో పాటుగా రూ. 500జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

**వెల్దండలో..**

వెల్దండ, మార్చి 27: మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కల్వకుర్తి న్యాయస్థానం జైలు శిక్ష విధించిందని ఎస్సై కురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత డిసెంబర్ 19న ముస్సిపాలిటీ భగత్‌సింగ్ తండాకు చెందిన ఇస్లావత్ శ్రీను మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడడంతో డ్రంకెన్‌డ్రైవ్ కేసున మోటు చేసి కోర్టు అప్పజెప్పగా కల్వకుర్తి జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి జాడ కావ్య కేసు విచారించి నాలుగురోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

## క్రీడలు ఆరోగ్యానికి మేలు..

బల్మూరు, మార్చి 27: క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని సునీల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మహదేవుపూర్‌లో ఎంపీఎల్ పోటీలను రెండోరోజు ఆయన తిలకించారు. అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.. తన సొంతంగా రూ. 40వేలు నగదును అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, రమేశ్‌రెడ్డి, తిరుపతి, శ్రీకాంత్, ఆనంద్‌గౌడ్, పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింటు శ్రీ కంటు భూమి రెడ్డి, తండ్రి స్వర్గీయ కె.లక్ష్మా రెడ్డి మరియు శ్రీమతి ఎమ్.కవిత భర్త ఎం.లక్ష్మా రెడ్డి, ఇద్దరి నివాసం: హైదరాబాద్ వారు ముకురాల్ గ్రామంలో సర్వే నెం.299/ఆ2లో ఎక.2-28 గుంటలు మరియు ఎక.2-00 గుంటలు మొత్తం ఎక.4-28 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమికి సంబంధించి మామిడాల నరేందర్ రెడ్డి తండ్రి స్వర్గీయ భూపాల్ రెడ్డి నివాసం: ముకురాల్ (గ్రా) వారితో అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు పైన తెలిపిన విక్రయదారులకు బయానాగా కొంత మొత్తాన్ని కూడా చెల్లించారు మరియు రిజిస్టర్డ్ సేల్ డీడ్స్ రూపంలో అమ్మకం లావాదేవీని పూర్తి చేయాలని ఉద్దేశిస్తున్నారు.
**ఆస్తి షెడ్యూల్:** ఎస్ఆర్ఓ కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలం, ముకురాల్ గ్రామం వద్ద గల సర్వే నెం. 299/ఆ2లో ఎక.4-28 గుంటలు విస్తీర్ణపు భూమి యావత్తు
**సరిహద్దులు: ఉత్తరం:** గూడూర్ గ్రామం నుండి ముకురాల్ గ్రామానికి వెళ్లే 30'వెడల్పు రోడ్, **దక్షిణం:** జంగయ్య భూమి, **తూర్పు:** కె.శ్రీశైలం భూమి, **పడమర:** కె.నారాయణ రెడ్డి భూమి.
ఎవరికైనా పైన తెలిపిన ఆస్తిపై ఏదేని హక్కు లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో వారు అవసరమైన డాక్యుమెంట్లతో సహా వెంటనే దిగువ సంతకందారు అడ్వకేట్‌ను సంప్రదించవలెను, లేనిచో సదరు అమ్మకం లావాదేవీ పూర్తి చేయబడను మరియు తదుపరి ఎలాంటి అభ్యంతరాలు అనుమతించ బడవు.
తేదీ: 27-03-2025
**M/s. P.V. అమరేందర్ రెడ్డి, అడ్వకేట్స్**
7-2-7/166, గ్రౌండ్ ఫ్లోర్, ఐశ్వర్య నిలయం, దుర్గానగర్, రోడ్ నెం.8, బైరమల్‌గూడ, కర్మాన్‌ఘాట్, హైదరాబాద్-500079, మొబైల్ నెం.: 9848276639

## 121 ఏండ్ల వృద్ధురాలు మృతి

మృతి చెందిన రాములమ్మ

నాగర్‌కర్నూల్, మార్చి 27 : 121 ఏండ్ల వృద్ధురాలు మృతి చెందిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం లక్నారంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకున్నది. లక్నారం గ్రామానికి చెందిన దర్నమోని రాములమ్మ(121 సంవత్సరాల 5 నెలలు) అనే వృద్ధురాలు ఆరోగ్యంగా జీవించింది. గురువారం మధ్యాహ్నం హఠాత్తుగా తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాములమ్మను గ్రామస్తులంతా గ్రామ పెద్దమ్మగా పిలిచేవారని, ఇంత కాలం ఆరోగ్యంగా జీవించి స్వర్గస్తులు కావడంతో ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థిస్తున్నారు.

## వసతి గృహంలో తనిఖీ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 27 : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్‌కర్నూల్ జిల్లా సెక్రటరీ సబిత కొల్లాపూర్ క్రాస్‌రోడ్డులో ఉన్న వాత్సల్య అనాథ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆహారం సరిగ్గా అందించడం లేదని సాయంత్రం పూటస్నాక్స్ కూడా అందించడం లేదన్నారు. అనంతరం ఆమె పిల్లలతో మాట్లాడుతూ వారికి ఏమైనా అసౌకర్యం కలిగితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## ఎస్సైకి వినతి

తాడూరు, మార్చి 27 : మండలంలోని గుంతకోడూరు గ్రామ సమీపంలో పౌల్ట్రీ ఫారాలు ఉన్నందున అక్కడి నుంచి వచ్చే దుర్వాసనతో గ్రామస్తులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని గుంత కోడూరు గ్రామస్తులు వాపోయారు. పౌల్ట్రీ ఫారాను గ్రామం నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారం మండల కేంద్రంలో ఎస్సై గురుస్వామికి, ఎంపీడీవో ఆంజనేయులుకు వినతి పత్రాలు అందజేశారు. పౌల్ట్రీ ఫారాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**అర్జెంటుగా కావలెను**
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

## ముక్కిడిగుండంలో తాగునీటి ఎద్దడి

కొల్లాపూర్ రూరల్, మార్చి 27: మండలంలోని ముక్కిడిగుండంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని గ్రామ గిరిజన సంఘం నాయకుడు వడ్త్యా గణేశ్ నాయక్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యలు పరిష్కరించాలని.ఆయన డిమాండ్ చేశారు.

ముక్కిడిగుండంలో తాగునీటి ఎద్దడి

## నాటకాలతో ప్రజా చైతన్యం

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 27 : సాహిత్యం, నాటకాలు, సత్యం, ధర్మం, న్యాయంలను ప్రబోధిస్తాయని ప్రజలను చైతన్యవంతులను చేస్తాయని నాగర్‌కర్నూల్ పట్టణ ఎస్సై గోవర్ధన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో కేసరి కళా వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ రంగ స్థల కళాకారుల కళా వేదిక అధ్యక్షుడు వెంకటపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కవులకు కళాకారులకు నా పక్షాన సహాయ సహకారాలందిస్తానన్నారు. అనంతరం కళాకారులు విష్ణుమూర్తి, కేశవాచారి, నాగేశ్వర్ రావు, సాయిబాబాగౌడ్, రామకృష్ణ, మల్లేశం, మల్లాజీ పరంధాములను సన్మానించారు. కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య సంస్థ గౌరవ అధ్యక్షుడు మోహన్, కవి కాశన్న, కళాకారులు విష్ణుమూర్తి, విజయ్, జీకే.వెంకటేశ్, వెంకటేశ్వర్లు, సౌభాగ్యలక్ష్మి, జయమ్మ, ఉన్నారు.

## ఇందిరమ్మ పాలనంటే అక్రమ అరెస్టులేనా?

పోలీస్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, మార్చి 27: ఇందిరమ్మ పాలనంటే అక్రమంగా అరెస్టులేనా అని మండల బీఆర్ఎస్ నా